కార్మికులు బాధ్యతగా పని చేయాలి

శ్రీరాంపూర్ ఆర్కే 6లో కార్మికులకు ఉద్యోగోన్నతి లేఖలు ఇస్తున్న మేనేజర్

శ్రీరాంపూర్, జూన్ 14 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 6గనిలో కార్మికులకు శుక్రవారం వివిధ క్యాటగిరీల్లో మేనేజర్ తిరుపతి ఉద్యోగోన్నతి లేఖలను అందించి బాధ్యతగా పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గనిలో 77 మంది కార్మికులకు యాక్టింగ్ ప్యానల్ ప్రకారం కోల్‌కట్టర్, సపోర్ట్‌మెంట్, ట్రామర్, లైన్‌మెన్, ఫ్యాన్ ఆపరేటర్, హెల్పర్, టబ్‌రిపేర్ మజ్దూర్ పద్నోతి లేఖలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, ఫిట్ కార్యదర్శి సంగం సదానందం, రాంచందర్, డిప్యూటీ మేనేజర్ రాం నర్సయ్య, వెంటిలేషన్ ఆఫీసర్ శ్యామ్, సీనియర్ పీవో సునీల్ కుమార్, నాయకులు బాలసాని లక్ష్మణ్, కారుకూరి నగేష్, మహే ష్, నర్సయ్య, సాయిబాబా, శ్రీనివాస్ ఉన్నారు.

గ్రీన్ మ్యాట్ చోరీ

శ్రీరాంపూర్, జూన్ 14 : నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు ఆర్కే 6 గుడిసెల్లోని ఓపెన్ జిమ్‌లోని గ్రీన్ మ్యాట్ గురువారం రాత్రి చోరీకి గురైంది. ఓపెన్ జిమ్‌కు ప్రతి రోజూ సుమారు 100 నుంచి 200 మంది వచ్చి ఉపయోగించుకుటున్నారు. గ్రీన్ మ్యాట్ దొంగతనానికి గురికావడంతో అసౌకర్యంగా మారింది. దీంతో కౌన్సిలర్ మేకల దాసు పరిశీలించి అధికారులకు ఫిర్యాదు చేశారు.

పైప్‌లైన్ పగిలి వృథాగా పోతున్న నీరు

అనారోగ్యానికి గురవుతున్న కార్మిక కుటుంబాలు

మెయిన్ పైపులైన్ పగిలి వృథాగా పోతున్న నీరు

శ్రీరాంపూర్, జూన్ 14 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 8కాలనీ, భగత్‌సింగ్ నగర్‌లోని కార్మికుల కుటుంబాలకు తాగు నీరు సరఫరా చేసే మెయిన్ పైపులైన్ పగిలి ప్రతి రోజు నీరు వృథాగా పోతోంది. దీంతో పగిలిన పైప్‌లైన్‌లోకి మురుగు నీరు చేరి కార్మిక కుంటుంబాలకు సరఫరా అవుతోంది. దీంతో కార్మిక కుటుంబాలు అనారోగ్యానికి గురవుతున్నారు. 6వ వార్డు కౌన్సిలర్ పూదరి కుమార్ సింగరేణి శ్రీరాంపూర్ సివిల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సివిల్ అధికారులచే జీఎం సంజీవరెడ్డి, పైపులైన్‌కు మరమ్మతులు చేయించాలని కోరారు.

దరఖాస్తులను పరిష్కరించాలి

రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ టౌన్, జూన్ 14 : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ధరణి, ప్రజావాణి కార్యక్రమాల ద్వారా అందిన దరఖాస్తుల పరిష్కరించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవిన్యూ శాఖ అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల కార్యచరణ ప్రకటనకు ముందే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1 లక్ష 38 వేల పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించామని, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారం కొరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేశామని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతి మంగళ, శుక్రవారంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యల దరఖాస్తులను సంబంధిత జిల్లా కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, ఈ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేశ్‌లతో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా జిల్లాలో భూ సంబంధిత సమస్యలపై 2 వేల 59 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి 4 రోజులలో పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాజ్‌కుమార్‌కు ఉత్తమ బ్లడ్ డోనర్ అవార్డు

రాజ్‌కుమార్‌కు అవార్డు అందిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

అవార్డును అందుకుంటున్న ఐఆర్‌సీఎస్ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి

మంచిర్యాల ఏసీసీ/ శ్రీరాంపూర్, జూన్, 14 : మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఎంవీటీ హెడ్ ఓవర్‌మెన్ దేవతల రాజ్‌కుమార్ అత్యధిక సార్లు రక్తదానం చేసినందుకు గాను రెడ్‌క్రాస్ సొసైటీ ఉత్తమ బ్లడ్ డోనర్‌గా అవార్డు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ వెల్ఫేర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా చోన్ గోతు, రెడ్‌క్రాస్ సొసైరా రాష్ట్ర చైర్మెన్ అజయ్ మిశ్రా, ప్రధానకార్యదర్శి మదన్‌మోహన్‌లు రాజ్‌కుమార్‌కు ప్రశంసా పత్రంతో పాటు ఉత్తమ బ్లడ్ డోనర్ అవార్డు అందించి అభినందించారు. అలాగే జిల్లాలో అత్యధిక రక్తదాన శిభిరాలు ఏర్పాటు చేసిన విభాగంలో మంచిర్యాల జిల్లా ఉత్తమంగా నిలవడంతో జిల్లా చైర్మెన్ భాస్కర్‌రెడ్డికి అవార్డు అందించి అభినందించారు. ఈ క్యాక్రమంలో హెల్త్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎంవీటీసీ మేనేజర్ కేవీ రామారావు, రెడ్‌క్రాస్ సబ్యుడు కాసర్ల రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీఎంఈ సకాలంలో పూర్తి చేయాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జీఎం

శ్రీరాంపూర్, జూన్ 14 : శ్రీరాంపూర్ ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో శుక్రవారం జీఎం ఆఫీస్‌లో జీఎం సంజీవరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ అన్ని గనులు, డిపార్ట్‌మెంటుల్లో పీఎంఈ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పర్సనల్ రికార్డులు కార్మికుల కటుంబ వివరాలు ఫొటోలతో సహా అనుసంధానం చేయాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలు ప్రతి ఒక్క సంక్షేమ అధికారి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైజీఎం అరవిందరావు, పీఎం రాజేశ్వర్, డీవైపీఎంలు దేవేందర్‌రెడ్డి, పీ రాజు, సీనియర్ పివో కాంతారావు, సునిల్, గౌస్‌పాషా, సంతన్, అజ్మీరా రమేశ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రెబ్బెన, జూన్ 14: సింగరేణి కాలరీస్ నస్పూర్‌లోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కోసం సింగరేణి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పిల్లలు దరఖాస్తు చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో మొత్తం సీట్లు 150 కాగా అందులో ఎల్క్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగంలో 30 సీట్లు, మెకానికల్-30 సీట్లు, సివిల్-30 సీట్లు, కంప్యూటర్-30, మైనింగ్-30 సీట్లు భర్తీ చేశామన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముగిసిన వేసవి కరాటే శిక్షణ శిబిరం

బెల్ట్‌లు సాధించిన విద్యార్థులు

సీసీసీ నస్పూర్, జూన్ 14 : నస్పూర్ నాగార్జునకాలనీలోని సింగరేణి ప్రాణహిత స్టేడియంలో నిర్వహించిన వేసవి కరాటే శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. సాధన స్పోర్ట్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నెల రోజులుగా ఉచిత కరాటే శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. చివరి రోజు వారికి బెల్ట్ టెస్ట్ నిర్వహించగా, విధిత, శ్రీచైత్ర, ప్రతిభ, ఆధ్య, హర్షిత, రేశ్వంత్, ఆరోహి, మనిష్‌లు ఎల్లో బెల్ట్ కైవాసం చేసుకున్నారు. దివ్య, దిరజ్, సంజయ్, ఆశ్వంత్‌లు ఆరెంజ్ బెల్ట్ సాధించారు. రాకేష్ అనే విద్యార్థి బ్లూబెల్ట్ కైవాసం చేసుకున్నాడు. వీరికి సాధన గ్రీన్ కిడ్స్ పాఠశాల చైర్మన్ పెంచాల శ్రీధర్, హెచ్ఎం నరేష్, కౌన్సిలర్ తోట శ్రీనివాస్‌లు విద్యార్థులకు బెల్ట్‌లు ప్రధానం చేశారు. ఈ శిక్షణలో దాదాపు 50మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ రంగ రమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఈపీ ఆపరేటర్ల పదోన్నతుల పరీక్షలు

ఖైర్‌గూడ ఓసీపీ లో పదోన్నతుల కోసం ఇంటర్వూలు నిర్వహిస్తున్న అధికారులు

రెబ్బెన, జూన్ 14 : బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో బెల్లంపల్లి రీజియన్ పరిధిలో(శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలు) ఈపీ ఆపరేటర్ పదోన్నతుల కోసం నిర్వహించిన పరీక్షలు శుక్రవారంతో ముగిసినట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. సీ గ్రేడ్ నుంచి బీ గ్రేడ్ పదోన్నతి కోసం 26 మంది ఈపీ ఆపరేటర్లు పరీక్షలకు హాజరయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా ఎస్‌వోటూజీఎం మచ్చగిరి నరేందర్, ఫిట్ ఇంజనీర్ వీరన్న, కార్పొరేట్ మెంబర్‌గా (పర్సనల్ మేనేజర్ మందమర్రి ఏరియా) శ్యాంసుందర్, బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీవైపీఎం వేణు, ఇంజినీర్లు మహేశ్వర్, కురేషిలతో పాటు పలువురు ఉన్నారు.